విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 20, జూలై 2023

పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు, కూరగాయల ధరలు, పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ నుండి మెడలో, ప్లేట్లలో కూరగాయలు వేసుకుని వినూత్నంగా నిరసన ప్రదర్శన శ్రీనివాస సెంటర్ వరకు బుధవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆందోళనను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహకార్యదర్శి ఎస్ బాబా వకృద్దీన్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చిన తర్వాత రోజురోజుకు పెట్రోలు, డీజీలు వంటగ్యాసు, కూరగాయలతో పెరిగిన వాటిని అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపిం చారు. టమోటా ధర కేజీ 150, ఇతర కూరగాయల ధరలు ఆకాశం అంటుకుంటున్నా పేదల తలపై చేతులు పెట్టి దువ్వడం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనంజయుడు, పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నారాయణమ్మ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సురేషు, సహాయ కార్యదర్శి ఎర్రిసామి, ప్రతాప్, మహానంది సీపీఐ నాయకులు శివ, హుస్సేన్, మాభాష,సుబ్బరాయుడు కలాం, సీపీఐ నాయకులు మధు, లింగయ్య, కరిముల్లా, కలాం పాల్గొన్నారు.మహిళానాయకురాలుఈశ్వరమ్మ, సలీమా, పెంచలమ్మ,సుబ్బమ్మ, కరిమున్నీసా పాల్గొన్నారు.

మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామమందు బీసీ కాలనీలో తాగునీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ బోరు వద్ద తాగునీటి కోసం కాలనీ వాసులు పడిగాపులు కాస్తున్నారు. బోరుకు విద్యుత్ మోటార్ కనెక్షన్ సౌకర్యం ఉన్నప్పటికీ రోజులో ఒక గంట మాత్రమే నీటిని వదులుతుండడంతో సమస్య తలెత్తుతున్నది. బోరు వద్ద మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి దానిలోకి నీటిని సరఫరా చేస్తే సమస్య తీరుతుందని కాలనీవాసులు చెబుతున్నారు.మినీ ట్యాంక్ ఏర్పాటు

చేస్తే తాగునీరు అందుబాటులో ఉండి తిప్పలు తప్పుతాయని,ప్రభుత్వఅధికారులుచర్యలు తీసుకుని తాగునీటిని అందుబాటులోఉండేలాచేయాలనిప్రజలు కోరుతున్నారు.

మొక్కజొన్న పంటలో ' కత్తెర పురుగు ' జాగ్రత్త

విశాలాంధ్ర -మిడుతూరు : జిల్లా ఏరువాక కేంద్రం, నంద్యాల 'ప్రిన్సిపల్ సైంటిస్ట్' (సస్యరక్షణ) డా. ఏ. రామకృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి, ఏం. పీరు నాయక్ మరియు ' ఆర్ బికెవి. ఏ.ఏ స్ హుసేన్ భాష, దేవ కుమార్ లు సంయుక్తంగా కలిసి బుధవారం మండలంలోని మాసపేట, దేవనూరు, కడుమూరు, పీరుసాహెబ్ పేట, చింతల పల్లి గ్రామాలలోని మొక్కజొన్న పంట పొలాలలో క్షేత్ర సందర్శన చేశారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించి నష్టం కలగజేస్తున్నట్లు గమనించడం జరిగిందని కత్తెర పురుగు నివారణకు గాను డా. ఏ రామకృష్ణారావు ప్రిన్సిపల్ సైంటిస్ట్ రైతులకు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

వెలుగోడు : మండలంలోని గుంతకందాల, అబ్దుల్లాపురం గ్రామాల

లో సాగుచేసిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ వారి సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలించడమైనది, ప్రస్తుతం 20 నుండి 45 రోజుల పంటలో కాండం తొలిచే పురుగు ఉన్నదని గమనించడమైనది, కావున రైతులు పురుగు వలన కలిగే నష్టాన్ని గమనించి నివారణ చర్యలు చేపట్టాలని కొరడమైనది.ఈ పురుగు గోధుమ రంగులో ఉండి లేత కాండాన్ని ప్రవేశించి అంతర్గత కణజాలను తింటాయి. వీటి నివారణకు ఒక హెక్టార్ కు ఫోరేట్ 4జి గుళికలు 10 కేజీలు లేదా కార్బోరిల్ 20 కేజీలు లేదా డైమిథియేటర్ 60 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం అయినది..ఈ ఖరీఫ్ 2023 నకు వెలుగోడు మండలంలో వరి పంటలో రెండు పొలం బడులు కేటాయించగా, మోత్కూరు, బోయరేవుల గ్రామాలను ఎన్నుకున్నట్లు ఏ.ఓ చెప్పారు. పొలంబడి కార్యాచర ప్రణాళికలను ఆప్‌లో నమోదు పరచడం జరిగిందని అన్నారు. తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం కొరకు రైతులకు పొలం బడి 14 వారాలు కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. వ్యవసాయ సిబ్బంది నాగలింగం, అంజిత్,నాగేంద్ర, రామలక్ష్మి అప్సర్ పాల్గొన్నారు.

నరసింహులును పరామర్శించిన బిసి రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లి మాజీ శాసనసభ్యులు బి.సి. జనార్దన్ రెడ్డి రథ సారధి రమణ తండ్రి నరసింహులు గత వారం రోజుల నుంచి అనారోగ్యంతో నంద్యాల పట్టణంలో నీ ఉదయానంద హాస్పిటల్ నందు చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఈ విషయం తెలుసుకొని బుధవారం నాడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి.రాజా రెడ్డి.

ఆదిలక్ష్మి బాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఇటీవల విషజ్వరంతో మృతి చెందిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయురాలు సుగాలి ఆదిలక్ష్మి బాయి (30సం:)కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం నాడు ఆత్మకూరు పట్టణంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా గాజులపల్లె గ్రామానికి చెందిన నాగమ్మబాయి,సూర్యనాయక్ దంపతుల కూతురు విభిన్న ప్రతిభావంతురాలైన సుగాలి ఆదిలక్ష్మి బాయి నేరవాడ మినీ గురుకులంలో గత 12సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ గత వారంలో విష జ్వరంతో కోలుకోలేక మరణించిదని,ఆమెపై ఆధారపడిన వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులు ఉన్నారని,వారు కూలి పని ద్వారా జీవనం కొనసాగిస్తున్నారు.కావున ఆదిలక్ష్మి బాయి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : ప్రస్తుత ప్రభుత్వంలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందని బుధవారం మండల టీడీపీ మహిళా సమైక్య నాయకురాలు నీతమ్మ, నళిని ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులలో రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ,వారిలో మైనర్ బాలికల పై కూడా హత్యాచారాలు జరగడంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం, ప్రతి8గంటలకు ఒక మహిళపై అత్యా చారం జరుగుతుందని వారన్నారు.దిశా చట్టం ఏదిశలో ఉందంటూ ఎద్దేవా చేస్తూనే, మహిళలకు తక్షణమే రక్షణ కల్పించాలని, లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర వద్దా యని హెచ్చరించారు. మాధవి, ఆశీర్వాద మ్మ, లక్ష్మీదేవి,రంగ లచ్చుమ్మ, సరస్వతి, మహాలక్ష్మి, రాధమ్మ,అధికసంఖ్యలోటీడీపీ మహిళలు పాల్గొన్నారు.

వినియోగదారులకు కరెంట్ ఉద్యోగుల షాక్

విద్యుత్ శాఖలో ప్రతి పనికి ఓ రేటు
స్తంభానికి వేలల్లో, ట్రాన్స్ ఫార్మర్‌కులక్షల్లో వసూళ్లు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : విద్యుత్ వినియోగదారులకు కరెంటు ఉద్యోగులు చుక్కలు చూపిస్తున్నారు. ప్రతిపనికి ఓ రేటు నిర్ణయించి అందిన కాడికి దండు కుంటున్నారని విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. కొంతమంది విద్యుత్ అధికారులు క్రింది స్థాయి ఉద్యోగుల సహకారంతో వినియోగదారులను, రైతులను పట్టిపీడిస్తున్నారు. కార్యాలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులు క్రింది స్థాయి వారికి వత్తాసు పలుకుతూ అందిన కాడికి అక్రమ మామూళ్లకు పాల్పడుతున్నారనిబాహాటంగా ప్రజలు చర్చించుకుం టున్నారు. దీనికి తోడు లైన్ మెన్లు ప్రతి పనికి ఓ రేటును నిర్ణయించి అవసరాలను బట్టి కొత్త స్తంభాలను వేయాలన్న, పాత వాటిని మార్చాలన్న వేల ల్లో ట్రాన్స్ ఫారం కావాలన్నా లక్షల్లో చాలానా కట్టాలంటూ విద్యుత్ కనక్షన్లు అవసరమైన వారికి మీటర్ రాకముందే చలానా బిల్లులు చూసి కరెంటు షాక్ కొట్టినట్లుగా ఉందని వాపోతున్నారు.

మీటర్ కావాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే.....: విద్యుత్ మీటర్ కావాలంటే ముడుపులు ఇవ్వాల్సిందేనని వినియోగ దారులు వాపోతున్నారు. సింగిల్ ఫేజ్ మరియు త్రీ ఫేజ్‌కు ఒక్కొక్క దానికి తగినట్టుగా ఓ రేటు నిర్ణంయించి అవసరాలను బట్టి ఇంటి మీటర్‌కు ఒక రేటు, షాపులకు, పరిశ్రమలకు, బావులకు మరొక రేటు వసూళ్ల కు పాల్పడుతున్నారని విద్యుత్ కనెక్షన్ అవసరదారులు లబోదిబోమంటున్నారు. ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా ఎత్తయిన కర్రలనే స్తంభాలుగా చేసుకొని ఇష్టా రాజ్యాంగా కనెక్షన్లు మంజూరు ఇస్తుండటంతో ఎప్పుడు ఎక్కడ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వసూళ్లు అక్రమ కనెక్షన్లు మంజూరులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి గుంటకు మీటరు మంజూరు

నేడు వెలుగోడుకు ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని 2వ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పిటిసి తనయుడు షంషీర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొంటారని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహ సారథులు, కన్వీనర్‌లు పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది.

అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని తుమ్మలపెంట గ్రామ సమీపంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌లో కార్మికుడు ఋషి (36) ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు విజయనగరం జిల్లాకు చెందిన ఋషి 13సంవ త్సరాలుగా అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో పిట్టరుగా పని చేస్తున్నాడని తెలిపారు. ఇతని భార్య పుష్పతో ఉండే మనస్పర్థల కారణంగా మూడు నెలల కిందట వైజాగ్‌కు బదిలీ చేయించుకుని వెళ్లాడన్నారు. తిరిగి ఇక్కడికి వచ్చిన తర్వాత భార్యతో వచ్చిన మనస్పర్థల కారణంగా క్షణికావేశంతో జీవితంపై విరక్తి చెందిక్వార్టర్స్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుడి తల్లి వెంకటరత్నంఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లీగల్ మెటాలజీ అధికారులు మెరుపు దాడి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలో తూనికలు, కొలతల అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. బుధవారం లీగల్ మెటాలజీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజా హుసేన్ ఆధ్వర్యంలో ధ్యాన ప్రియ, భాగ్య లక్ష్మీ,సూపర్ మార్కెట్‌ల పై దాడులు నిర్వహించారు. ధ్యాన ప్రియ కిరణం స్టోర్ లో 25 కేజీల బియ్యానికి 23 కేజీలు, 0 కేజీల బియ్యానికి 47కిలోలు ఉండగా,మరో భాగ్య లక్ష్మీ కిరాణం స్టోర్ లో కంది బెడలకు ఎలాంటి బిల్లులు,

రషీదు పత్రాలు లేనందున ఈ రెండు కిరాణం స్టోర్స్‌కు కేసు నమోదు చేశారు.అయితే సూపర్ మార్కెట్లపై దాడులు నిర్వహించగా 25 కిలోల బియ్యానికి 24 కిలోలు ఉండడంతో రూ 25 వేల రూపాయలను ఫైన్ విధించినట్లు మెటాలజీ సీఐ ఖాజా హుస్సేన్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ పట్టణంలో కిరాణాల యజమానులు విచ్చలవిడిగా కొలతలల్లో మోసాలు, అధికధరలకు నిత్యావసర సరుకులను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,ప్రజలను మోసగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈతనిఖీలలోమెటాలజీసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో జీవితాలకు భరోసా ఎక్కడ?

విశాలాంధ్ర - పాణ్యం : చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో వారి జీవితాలకు భరోసా కరువవుతోందనీ బెస్త సాధికార కమిటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ పోషణ భారమై జాలరులు ప్రాణాలను పణంగా పెట్టి నదుల్లో, ప్రాజెక్టుల్లో చేపల వేటకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నా రన్నారు. చేపలు పునరుత్పత్తి దశలో ఉండటంతో మత్స శాఖ చేపల వేటను ప్రతి ఏట రెండు నెలల పాటు నిషేధిస్తుందన్నారు. దీంతో

రెండు నెలల పాటు జాలర్లు ఉపాధి కోల్పోతున్నారు.ఈ క్రమంలోనే రెక్కాడితేగాని డొక్క ఆడని పరిస్థితిలో జీవనం సాగిస్తూనన్నారు.వేట నిషేధ సమంయంలో రెండు నెలల పాటు తమను ప్రభుత్వమే ఆదుకోవాలని మత్స్యకారులు కోరుతు న్నారు. అలాగే 50 ఏండ్లకే మత్స్యకారులకు పిన్షన్ ఇచ్చిన ఘనత నాటి ప్రభుత్వము చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇప్పటి ప్రభుత్వం కొత్త సొసైటీలను ఎర్పాటు చేసి కొత్తగ సొసైటిలోని సభ్యులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు,వలలు, మోటార్ సైకిళ్ళు మరియు ఇతర సదుపాయాలు కల్పించి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు.

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖ పై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలని కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన పట్టణ పోలీ స్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. ముందుగా ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, ఆళ్లగడ్డ డిఎస్పీ బి.వెంకట రామయ్య, ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం.రమేష్ బాబు, సిరివెళ్ల సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై వెంకట్ రెడ్డి, సబ్ డివిజన్ లోని ఎస్సైలు, సిబ్బంది స్వాగతం పలికారు. పలు రికార్డులను, స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల మర్యా దగా నడుచుకోవాలని ఆదేశించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్టేషన్ల వార్షిక తనిఖీ జరుగుతూ ఉంటుందని, స్టేషన్ ఎలా ఉంది.స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, స్టేషన్ల పరిధిలో నేర నియంత్రణ,శాంతి భద్రతల పరిస్థితిలు మరియు అసాంఘిక కార్యకలాపాల గురించి నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల గురించి ఆరా తీశారు. మహిళలపై జరుగుచున్న నేరాలపై ప్రత్యక దృష్టి ఉంచాలని, దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యతతో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి నిందితులను అరెస్ట్ చేయాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. స్టేషన్‌లో ప్రతి ఒక్క రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్, దిశ యాప్ రిజిస్ట్రేషన్ మరియు డయల్ 112, 100 నంబర్ల వాటి ఉపయోగం గురించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశా లలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని,దొంగతనాల నివారణ కొరకు పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. పట్టణంలోని రహదా రులపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం, రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

గంజాయి నేరాల్లో పట్టుబడే వారిపై పిడి యాక్ట్ : కర్నూలు రేంజ్ పరిధిలో గంజాయి సాగు, రవాణా అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంజాయి నేరాలలో పట్టుబడితే నేరస్తులకు 6 నెలల పాటు జైల్లో ఉంచేలా కఠిన చర్యలు తీసుకుంటామని, రిపీటెడ్‌గా గంజాయి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేసి రౌడీ షీట్లను కూడా ఓపెన్ చేస్తామని ఆయన హెచ్చరించారు.శాంతి భద్రతల విషయాన్నికొస్తే ఇక్కడ ట్రాఫిక్ తదితర ఎలాంటి సమస్యలు లేవని గమనించడం జరిగిందని, ఇటీవల మహానంది మండల వార్త విలేఖరి మధు పై జరిగిన దాడిని గురించి విలేకరులు ప్రశ్నించగా ఈవిషయంపై బాధ్యులపైకేసునమోదుఅయిందని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంగన్వాడీ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ తేజేశ్వరి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సిరివెళ్ల మండలం రాజానగరం, గుంప్రమానుదిన్నె కేంద్రాలలో రెండు అంగన్వాడి వర్కర్ పోస్టులు ఖాళీగా ఉండగా మరో 5 గ్రామాలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులకు 22లోపు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ విజ్ఞప్తి చేశారు. వివరాలకై ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

స్పందన వినతులపై నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ : మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందనకు గ్రామ సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు ప్రాధాన్యతగా ప్రతి వినతికి బాధ్యతగా ఉండి బాధితులకు న్యాయం జరిగేలా పని చేయాలని తహశీల్దార్ రవికుమార్ సూచించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో పరిష్కారం కావాల్సిన వినతులు నేరుగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ నిర్వహించే స్పందన కార్యక్రమానికి ప్రజలు వెళ్లి వినతులు ఇవ్వడం ఆక్షేపణీయమన్నారు. దీనిపై కలెక్టర్ పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన మనలో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తమ పరిధిలో పరిష్కారం కాకపోతే మండల స్థాయి అధికారులను సమన్వయం చేసుకొని బాధితులకు న్యాయం చేయవలసిన ఉద్యోగులపై ఉందన్నారు. సమస్యలు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించ దానికి మండల స్థాయిలో ఐదు మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీలో తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్సై, పశువైద్యాధికారి, మండల వ్యవసాయ అధికారులు ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపీఓ రవిప్రకాష్, ఏవో రాజేంద్ర కుమార్, ఈఓపిఆర్‌డి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర నంద్యాల రూరల్ : మహానంది మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని చంద్రపాల్, ఎన్ఎం నాగరాజులు జిల్లా పంచాయతీ అధికారి మంజుల వాణికి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంనుండి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ వారికి సమాచార హక్కు చట్టం కింద సమాచారం కావాలని పలుమార్లు విజ్ఞాప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఎన్నోమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామలో వైకాపా నాయకులు అధికారం అడ్డంపెట్టుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు.సమాచారం హక్కుచట్టం కింద తాము అడిన సమస్యలపై అధికారులు ఖచ్చితమైన సమాదానం ఇవ్వాలని లేనిపక్షంలో వివిధ ప్రజాసంఘాల ద్వారా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఓటర్ల నమోదులో జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర -డోన్ రూరల్ : ఓటర్ల నమోదులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీవో వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. కేంద్రం నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎటువంటి పొరపాటుకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు విద్యాసాగర్, నరేంద్ర నాథ్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మధు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు (ఏఐటీయూసీ) డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివబాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో కార్మికులకు పెనుబారంగా ఈ పథకం మారిందని, మహిళా కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ పథకాన్ని కొనసాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకానికి మెస్ చార్జీలు పెంపుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆశ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి గురమ్మ, నంద్యాల జిల్లా ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, బనగానపల్లె మండల కార్యదర్శి జి కులాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మరో స్వాతంత్ర పోరాటానికి చిహ్నంగా ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఏఐటియుసి కార్యదర్శి ఎం రమేష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికార దాహంతో అన్ని వర్గాల ప్రజల పాలిట శాపంగా మారారని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పేదల శ్రమను వారికి దోచిపెడుతూ బ్రిటిష్ నాటి కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నాడని ఇలాంటి కార్మిక వ్యతిరేకిని ఈ దేశం నుండి తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాను రాను నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టే పరిస్థితి వస్తుందన్నారు. దేశానికి వెన్నెముక్కల ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల పేరుతో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అరాచక పాలన సాగిస్తున్నాడని, నరేంద్ర మోడీ పాలన అంతం కావాలంటే కార్మిక, ప్రజలంత ఏకమై పోరాటాలు కొనసాగించాలని గద్దె దించాలన్నారు. ఆగస్టు 9వ తేదీన మరో స్వాతంత్ర పోరాటానికి చిహ్నంగా దేశ వ్యాప్తంగా జరుగునని విజయవాడలో జరుగు హోర్డాలను కార్మిక గర్జన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు మక్బూల్ బాషా, సలీం,రాజు,వలి తదితరులు పాల్గొన్నారు.

మోసపోయిన వారికి అండగా నిలిస్తే కేసులా..?

విశాలాంధ్ర - డోన్ : ఉద్యోగాలు ఇప్పిస్తామని 16లక్షల రూపాయలు మోసం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయమంటే బాధితులకి అండగా నిలిచిన ఏఐవైఎఫ్ నాయకులపై కేసులు నమోదు చేయడాన్ని సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ ఖండించారు.బుధవారం స్థానిక నక్కి రామన్నభవన్లో ఆయన మాట్లాడుతూ డోన్ మండలంలో నిరుద్యోగులను ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన బిజెపి ఆర్మీ రామయ్య తన గ్రూపును వెంటనే అరెస్ట్ చేయాలని ఈ విషయం లో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసుల తీరు అనుమానం కలిగించే లా ఉందని ఆయన అన్నారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేయకపోతే డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మండలంలలోని గార్లదిన్నె గ్రామంలో ప్రధాన కూడలిలో ఆగిన వర్షపు నీరు, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెటుకున్నా పట్టించుకోవడం లేదని రోడ్ లో వర్షపు నీరు ఆగడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దుర్వాసన వెదజల్లుతున్న ప్రజల ఇబ్బందులను అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదు తక్షణమే సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తిమ్మగిరుడు పేర్కొన్నారు.బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గతములో అధికారులకు వినతిపత్రాన్ని అదించడం ధర్నాలు,చేయడంజరిగిందనిఆయనతెలియచేశారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు సాధించాలని కోరారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూల్ నగర ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆటో యూనియన్ నగర అధ్యక్షులు వి రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష , కార్యదర్శులు బి వెంకటేష్ జి.చంద్రశేఖర్, ఆటో యూనియన్ నగర కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో సరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెరుగుతున్నటువంటి డీజిల్ ,పెట్రోల్ ,గ్యాస్ ధరలు తగ్గించాలని కోరారు. ఆటో రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం పెంచినటువంటి ఈ చలానా రేట్ల వలన, ఈ చలానాల రుసుము వేయడం వల్ల ఆటో కార్మికుల జీవనం దుర్భరమైందని తక్షణమే ఈ చలనా రుసుం రద్దుచేయాలని కోరారు.ఈ సమావేశంలో. ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు, ఆటో యూనియన్ ఈశ్వర్‌రెడ్డి,సోమన్న,లవకుమార్,రమణ,మద్దిలేటి,కృష్ణతదితరనాయకులుపాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి సీపీఐ నాయకుల సన్మానం

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు ఇస్వి పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు. బుధవారం బదిలీపై వెళుతున్న ఎస్ఐ శ్రీనివాసులును ,సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ ఆధ్వర్యంలో శాలువతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలే పరిరక్షణే ధ్యేయంగా మూడు సంవత్సరాలు మండలంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారన్నారు. కరోనా సమయంలోను మండల ప్రజల శాంతి భద్రతలే ధ్యేయంగా పనిచేశారని కొనియాడారు .మట్కా, గుట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. మండలంలో ఏ చిన్న గొడవలు జరిగినా వెంటనే స్పందించి న్యాయం చేసే వారని ఈ కార్యక్రమంలో తెలిపారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ప్రశంసలు చూరగొని, సమర్థవంతమైన ఎస్ఐగా పేరు సంపాదించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, గోపాల్, నర్సింహులు, ముద్ద రంగప్ప, ఆంజనేయ, రెక్కల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఇంగళద హాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. సచివాలయం సిబ్బంది ఉద్యోగస్తులతో సమస్యలను అడిగి తెలుసుకోని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పాదయాత్రలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారంగా అధికారంలోకి వచ్చిన తరువాత తర్వాత నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమాన్ని కొనసాగించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశంలో గర్వించదగ్గ రాష్ట్రంగా చేశారని అభివర్ణించారు తన హాయంలోఇంగల ద హాల్ గ్రామానికి ఐదు కోట్ల 16 లక్షల 30వేల రూపాయల వివిధసంక్షేమ పథకాల నగదు ప్రజల ఖాతాలకు నేరుగా విడుదలయ్యాయన్నారు .గడప గడప కార్యక్రమం సందర్భంగా గ్రామానికి 20లక్షల రూపాయలు మంజూరు చేస్తానని 10 లక్షల రూపాయలతో గ్రామాల్లో సిసి రోడ్డు డ్రైనేజ్ నిర్మించాలని అలాగే మిగిలిన 10లక్షల రూపాయలతోగ్రామం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లే దారికి సీసీ రోడ్డు వేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సర్పంచ్ సి.ప్రమిదవతి ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు వైకాపా తాలూకా ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి,వైకాపా నాయకులు ప్రహల్లాద రెడ్డి ,వెంకట్రామిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకట్రాముడు సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున,ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా, వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా,ఎండిఓ రాధా ,ఓబులమ్మ,ఆదినారాయణ,గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు గృహసారథులు సచివాలయం కన్వీనర్లు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి విరాళం

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని నేమకల్లు గ్రామపంచాయతీ మజార గ్రామమైన సంఘాల గ్రామమునందు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కొరకు రూ. 20 వేలు ఆ గ్రామ పెద్దలకు విరాళంగా అందజేయడం జరిగిందని ఉమ్మడి జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ అండ్ జోనల్ అధ్యక్షులు, చిప్పగిరి జడ్పీటీసీ సభ్యులు విరుపాక్షి అన్నారు . బుధవారం మండల పరిధిలోని నేమకల్ గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా మజార గ్రామమైన సంఘాల గ్రామ పెద్దలు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చిప్పగిరి జడ్పిటిసి సభ్యులు వీరపాక్షి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన స్పందిస్తూ తనవంతుగా అన్నదాన కార్యక్రమానికి రూ . 20 వేలు విరాళంగా గ్రామ పెద్దలకు అందజేయడం జరిగిందన్నారు.

ఓటర్ల లిస్ట్ ప్యూరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా ఓటర్ల లిస్ట్ ప్యూరిఫికేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కర్నూలు నగరంలోని దండిగేరిలోని 20వ, పెద్దపడఖానాలోని 21వ సచివాలయములను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగరపాలక కమిషనర్ భార్గవ తేజలతో కలిసి తనిఖీ చేసి బూత్ లెవల్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు నగరంలోని ఓటర్ల లిస్ట్ ప్యూరిఫికేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని బూత్ లెవల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఒకే ఇంటిలో పదిమంది ఓటర్లు ఉన్నట్లయితే అటువంటి ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలన్నారు, వాస్తవానికి సంబంధిత ఓటర్లు ఆ ఇంట్లో లేకపోతే ఫారం 8ద్వారా తొలగించాలని, ఒకవేళ వారు వేరే ఇంటికి మారినట్లయితే ఫారం-7ద్వారా వారి చిరునామా మార్పు చేయాలని కలెక్టర్ బూత్ లెవెల్ అధికారు లను ఆదేశించారు. రేపటి నుండి ఆగస్టు 21వ తేది వరకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల లిస్ట్ స్వచ్ఛీకరణ చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వ హించాలన్నారు. సర్వేకి వెళ్ళినప్పుడు 18సంవత్సరములు నిండిన వారు ఆ ఇంట్లో ఉన్నట్లైతే వారిని ఓటరుగా నమోదు చేయాలని, ఓటు ఉన్న వ్యక్తి మరణించి ఉంటే వారి ఓటును ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలని ఈ కార్యక్రమాలను అతి జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. నగరంలో ఒక్కటే ఇంటి చిరునామాలో 10మంది ఓటర్లు ఉన్న ఇళ్లను గుర్తించామని అటువంటి ఇళ్ళ దగ్గరికి వెళ్లి పరిశీలిస్తున్నామని వాస్తవానికి ఇంటి నెంబర్ ఒకటే ఉన్న ఆ ఇంటి మొదటి అంతస్తు లోనూ, రెండవ అంతస్తులోనూ ఓటర్లు ఉన్నట్లుగా గమనించామని అలాంటి ఓటర్లు ఉన్న ఇంటికి మొదటి ఫ్లోర్ కి - ఎ, రెండో ఫ్లోర్ కి - బీ, మూడో ఫ్లోర్‌కి - సీలాగా నంబర్లను కేటాయించ నున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ తేజ కలెక్టర్‌కు వివరించారు. అడిషనల్ కమిషనర్, కర్నూలు రూరల్ తహసిల్దార్, పాల్గొన్నారు.

గృహనిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ : జిల్లాలలో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని పిడి వెంటకనారాయణ అన్నారు. బుధవారం ఎమ్పీడిఓ కార్యాలయంలో స్పెషల్ అపీసర్ శ్రీనివాసరావు అధ్యక్షతన పంచాయతి కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు.మండలంలో 1180జగనన్న నవ రత్నాలు పేదలందరికి ఇళ్ళు మంజూరైనట్లు ఇంతవరకు 603 ఇళ్లు పూర్తైనట్లు,ఇంకా బిబిఎల్ 244,బిఎల్ 161, ఆర్ఎల్ 119,ఆర్‌సి 53 వివిద స్థాయిలో ఉన్నట్లు ఇఎలు లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణల వేగం పెంచేలా చుడాలన్నారు. తహశీల్దార్ వెంకటేష్‌నాయక్ జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కోన్నారు. ఎమ్పీడిఓ గౌరిదేవి,హౌసింగ్ ఎఈ అనిరుధ్,విఆర్ ఎఈ ఇంచార్జీ ఉదయ్, పాల్గొన్నారు.

విఆర్వోలు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - దేవనకొండ : మండలానికి ముగ్గురు విఆర్వోలు బదిలిపై వచ్చారు.మండల పరిధిలోని పోట్లపాడు విఆర్వోగా ఆనంద్,చెల్లలచెలిమల విఆర్వోగా చంద్ర,తెర్నేకల్ విఆర్వోగా మునీర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరంత గతంలో విఆర్ఎలుగా పనిచేస్తు విఆర్వోలుగా పదోన్నతిపై వెళ్ళి మరలా మండలానికి తిరిగోచ్చారు.

ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీ నేచురల్ ఫార్మింగ్ మండల సీఆర్ పి శ్రీశైలం రైతులకు జీవామృతం, నీమాస్త్రం తయారీ విధానము మరియు ఉపయోగాలపై అవగాహన కల్పించారు.గౌరైల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కె యల్లప్ప, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు సాగు సాయం అందించాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.తిమ్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తాలూక రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నాగేంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యాజమాన్యంతో ప్రమేయం లేకుండానే కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చి సాయం చేయాలని, రెండు లక్షల రూపాయలు వరకు పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ మూడవ స్థానంలో ఉందని, వారిలో అత్యధికులు కౌలు రైతులే ఉన్నార న్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అటకెక్కించారని ఆరోపించారు. రైతు సంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్దానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. మరోపక్క ప్రతి సంవత్సరం సాగు ఖర్చు పెరుగుతూనే ఉందన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించ దానికి రెండు ఎకరాలు ఉన్న ప్రతి రైతుకు రూ.20వేల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీన కర్నూలు కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం అలాగే 30వ తేదీన అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో విజయ వాడలో రైతు సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ పాల్గొంటు న్నట్లు తెలిపారు. రైతు సంఘం తాలూకా నాయకులు హెూతురప్ప, ఉరు కుందప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బ్రహ్మయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏఐటీయూసీ నాయకులు హనుమంతు, చంద్రశేఖర్, పాండు, గోవిందు, పెద్దయ్య, మల్లికార్జున, నాగరాజు, రవి పాల్గొన్నారు.

దేవనకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరహాలో ఎకరాకు రూ.10వేలు సాగు పెట్టుబడి ఎంజిఎన్ ఆర్‌జిఎస్ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయాలసి, రైతులకు రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేసి, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని, పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలని, వేదావతి, గుండ్రేవుల,ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ నెల 24న కర్నూలులో జరిగే దర్నాను జయప్రధం చేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. జగదీష్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి శివశంకర్ అధ్యక్షతన నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో పంటలు పండించేందుకు రైతులు ఆసక్తి చుపర న్నారు. మండలంలో హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి అన్ని గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24న కర్నూల్ కలెక్టరెట్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమంను జయప్రదం చేయాలని రైతులకు పిలుపు నిచ్చారు.రైతుసంఘం నాయకులు బూసల. నాగరాజు, కౌలుట్ల, నాగరాజు, ఖాసీం,రమేష్,మద్దిలేటి, మహబూబ్ భాష, బాలన్న, ఆంజనేయులు, కోదండ ,తదితరులు పాల్గొన్నారు.

అండర్- 19 క్రికెట్ జట్టుకు ఆదోని అమ్మాయి ఎంపిక

విశాలాంధ్ర - ఆదోని : అండర్ 19 కర్నూల్ జిల్లా క్రికెట్ టీంకు ఆదోని అమ్మాయి సంజన సెలెక్ట్ కావడం అభినందనీయమని ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు ముజీబ్ అహ్మద్, కోచ్ బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక బీమాస్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణానికి చెందిన సంజన కిడ్డీస్ స్కూల్లో 9వ తరగతి చదువుతూ కర్నూల్ జిల్లా క్రికెట్ జట్టు అండర్-15, అండర్-19 కి సెలెక్ట్ అయిందని, పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారి తల్లిదండ్రుల సహాయ సహకారాలతోనే విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారని వారు అన్నారు. ఆదోని నుండి జిల్లా ,రాష్ట్ర జట్లలో స్థానం సంపాదించి ఇండియా క్రికెట్ టీం కు సెలెక్ట్ అయిన అంజలి శర్వానిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థులు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చాటుతూ ఉన్నారని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆదోని తాలుక క్రికెట్ అసోసియేషన్ కు ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు. ఈ సమావేశంలో సంజన తండ్రి పంపాపతి పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : వ్యవసాయ లాభసాటిగా ఉండాలంటే కచ్చితంగా డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి తీరాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయం నందు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రైతు సంఘం తాలూకా కార్యదర్శి కే.సి జబ్బర్ అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి. పంపన్న గౌడ్, సిపిఎం నాయకులు అబ్దుల్లా,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రాజు, సీపీఐ ఎంఎల్ నాయకులు సంజీవ్ మాట్లాడుతూ రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడో స్థానం ఉందని వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే అని ఇప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మభ్యపెట్టి మోసం చేయడం జరుగుతుందే తప్ప ఎక్కడ కూడా కనీస మద్దతు ధరలకు రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారని కాబట్టి తక్షణమే రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో మన రాష్ట్రంలో కూడా ప్రతి రైతుకు సాగు సాయం ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతన్న ఆదుకోవాలి, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయాలి,రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పంట రుణాలు ఇవ్వాలి, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, ఆర్డీఎస్, గుండ్రేవుల నీటిపారుదల ప్రాజెక్టులు తక్షణమే నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు బీటీ చిన్నాన్న, భాస్కర్ యాదవ్,నాగప్ప, గిడ్డయ్య, సుంకన్న,లక్ష్మన్న, నరసింహులు, హనుమంతు,ఏసోబు, మల్లికార్జున పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని బుక్కాపురం కలగొట్ల పుల్లగుమ్మి రైతుల భరోసా కేంద్రాలను పత్తికొండ వ్యవసాయ సంచారకులు పత్తికొండ ఏ మోహన్ విజయ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా సిబ్బంది సమయపాలన పాటించి రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని రైతు భరోసా కేంద్రంలో అమలవుతున్న సేవలను ఎప్పటికప్పుడు రైతు భరోసా సిబ్బంది రైతులకు తెలియజేయాలని అన్నారు. రైతు భరోసా కేంద్రం 1 నందు రైతు భరోసా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాలలో పెండింగ్ లో ఉన్నటువంటి పీఎం కిసాన్ పథకము ఈ కేవైసీ తరిజన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని గ్రామాలలో అర్హులైన కౌలు రైతులకు గుర్తించి మీ గ్రామ విఆర్‌ఓ గారితో కవులు కాడను చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబరా సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ రాజేశ్వరి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : జిల్లా అధికారుల ఆదేశాల మేరకు క్రిష్ణగిరి తహశీల్దార్‌గా పి.రాజేశ్వరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ అవినీతిలో భాగంగా జిల్లా అధికారులు సస్పెన్షన్ చేయడంతో ఖాళీ ఏర్పడింది. దీంతో వెల్దుర్తిలో విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ రాజేశ్వరుని బదిలీపై క్రిష్ణగిరి తహశీల్దార్‌గా నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని వీలైనంతవరకు పరిష్కరిస్తామన్నారు.

విత్తన,పురుగు మందుల నమూనాల సేకరణ

విశాలాంధ్ర - సి.బెళగల్ : విత్తనాలు, పురుగుమందుల నమూనాలను పరీక్షల కొరకు శాంపిల్స్ తీయడం జరిగింది. బుధవారం మండల కేంద్రమైన సి బెళగల్‌లోని మన గ్రోమోర్ సెంటర్,బిస్మిల్లా ట్రేడర్స్ నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పురుగు మందులు, విత్తన లను శాంపిలుసు తీసిన వాటిని పరీక్షల నిమిత్తం గుంటూరు ,విశాఖపట్నం ల్యాబ్ లకు పంపడం జరుగుతుందని అలాగే నాణ్యత ప్రమాణం దృష్ట్యా ఈ పరీక్ష నమూనాలను తీయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తనా, పురుగుమందుల దుకాణాల యజమానులు స్టాక్ రిజిస్టర్లు మెయింటెనెన్స్ చేయాలని అలాగే , స్టాక్ బోర్డులను కచ్చితంగా కనపడే విధంగా ఉండాలని అలాగే ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువగా అమ్మితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు ఎంపీఈఓ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ADONI MUNICIPALITY
e-Procurement Tender Notice
Roc.No.15/2023-24-E1 Dated :20-07-2023
Invite Tender Notice under kuda funds and GGMP Funds
Down loding Start date Time : 20 - 07 - 2023 @ 6.00 PM
Down loding End date Time : 07 - 08 - 2023 @ 3.00 PM
For further details the tenderer may visit e-procurement plateform on WWW.tender.apeprocurement.gov.in. or Cell No.9849906650
COMMISSIONER
ADONI MUNICIPALITY.

ఎస్ఐగా మహేష్‌కుమార్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు ఎస్ఐగా మహేష్ కుమార్ పోలీసు స్టేషన్‌లో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన శ్రీనివాసులు ఇస్వీకి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ కుమార్ విలేఖరులతో మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతలను నెలకొల్ప డంలో ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ప్రజలు శాంతియుతంగా జీవించాలని, గొడవలకు వెళ్లొద్దని హితవు పలికారు.